కథల పుస్తకాలు చదవాలి

ఇచ్చోడ, మే 16 : కథలతో కూడిన పుస్తకాలు చదవడంతో విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని ఇచ్చోడ, బజార్‌హత్నూర్ మండలాల రూమ్ టూ రీడ్ కోఆర్డినేటర్ ఉదయశ్రీ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేసి పిల్లలు, తల్లిదండ్రులకు రూమ్ టూ రీడ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు 040-45209722 నంబర్‌కు ఫోన్ చేసి రోజుకు ఒక కొత్త కథను వినే అవకాశాన్ని కల్పించారన్నారు. మండలంలోని గేర్జం, జామిడి, అడిగామ(కే), ఎస్సీ కాలనీలో సమ్మర్ క్యాంపు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీ శ్యాం సుందర్, విద్యార్థులు, తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉచితంగా బస్‌పాసులు ఇవ్వాలి

వినతిపత్రం ఇస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఎదులాపురం, మే 16 : విద్యార్థులకు ఉచితంగా బస్‌పాసులు ఇవ్వాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎర్రజి హరీశ్ అన్నారు. గురువారం జిల్లా డిపో మేనేజర్ కల్పనను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ నాయకులు శ్రీకర్, శ్రీకాంత్, విశాల్, శివమణి ఉన్నారు.

బడి పిల్లల యూనిఫాం కుట్టించాలి

జైనథ్, మే 16 : బడి పిల్లల యూనిఫాం మహిళా సంఘాల సభ్యులచే కుట్టించాలని మండల ఐకేపీ, ఏపీఎం భగవాండ్లు సూచించారు. గురువారం ఐకేపీ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు చేయూత నివ్వాలన్న ఉద్దేశ్యంతోనే మహిళలకు స్కూల్ డ్రెస్సులు కుట్టే అవకాశం ప్రభుత్వం ఇచ్చిందన్నారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, రుణాల రికవరీ చేయించాలన్నారు. ఆన్‌లైన్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సీసీలు ఎల్టీ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ఎదులాపురం, మే 16 : కార్పొరేట్ (ఇంటర్) కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ప్రభుత్వ పాఠశాల, వసతి గృహాల్లో చదివి వార్షిక పరీక్షలో 7.0 జీపీఏ ఆపై ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని డీఎస్సీడీవో భగత్ సునీతాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ www.telanganapass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

మర్లపెల్లిలో జవాన్ వర్ధంతి

నివాళులర్పిస్తున్న ఎస్ఐ రాము, గ్రామస్తులు

బోథ్, మే 16 : మర్లపెల్లి గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ గోడిసెల సతీశ్ గౌడ్ వర్ధంతి గురవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాము, కుటుంబ సభ్యులు సూర్యమాల, సందీప్ గౌడ్, అక్షయ్ గౌడ్, ఎస్ఐ రంగారెడ్డి పాల్గొన్నారు.

కరెంట్ బోర్డు ధ్వంసం

కరెంట్ బోర్డులను చెల్లాచెదురుగా చేసిన దండుగులు

ఎదులాపురం, మే 16 : జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గల స్విమ్మింగ్‌పూల్‌కు విద్యుత్ సరఫరా చేసే కరెంట్ బోర్డులను గురువారం గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. స్విమ్మింగ్ పూల్‌కు ప్రతినిత్యం నీటి సరఫరా చేసే మోటర్లకు సంబంధించిన కరెంట్ బోర్డును ధ్వంసం చేసి ఫ్యుజ్‌లను చెల్లాచెదురుగా పడేసి వైర్లను కత్తిరించారని స్విమ్మింగ్ కోచ్ కొమ్ముకృష్ణ తెలిపారు. ఈ సంఘటను జిల్లా క్రీడాల అధికారి వెంకటేశ్వర్లుకు తెలియజేశామని పేర్కొన్నారు. వెంటనే మరమ్మతులు చేయించి స్విమ్మింగ్‌పూల్‌కు వచ్చే వారికి ఇబ్బంది కలగలకుండా చూస్తామని జిల్లా క్రీడాల అధికారి తెలిపారు. సంఘటనపై సూపరిండెంట్‌తో విచారణ జరిపిస్తామన్నారు.

భార్యను వేధించిన కేసులో భర్తకు 18 నెలల జైలు

ఎదులాపురం, మే 16 : భార్యను వేధించిన కేసులో భర్తకు 18 నెలల జైలు శిక్ష, రూ.2500 జరిమానా విధిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్‌రావు గురువారం తీర్పును వెలువరిచినట్లు కోర్టు లైజన్ అధికారి ఎం గంగాసింగ్ తెలిపారు. జైనథ్ మండలం నిరాల గ్రామానికి చెందిన మహిళను మహారాష్ట్ర తాలూకా ఘటంజి గ్రామానికి చెందిన అగు సావాపురే దీక్షిత్‌సరత్‌తో వివాహమైంది. పెళ్లి అయిన కొన్ని నెలల నుంచి భర్త వరకట్నం కోసం వేధింపుల గురి చేయడంతో భర్తపై జైనథ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పీసీఆర్ కోర్టులో న్యాయవిచారణ అనంతరం ముద్దాయికి 18 నెలల జైలు శిక్ష, రూ.2500 జరిమానా విధించారు. ఈ విషయమై జిల్లా కోర్టులో ఆఫీలు చేయగా ఇరువర్గాల వాదనలు విని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పును వెలువరించినట్లు కోర్టు లైజన్ అధికారి తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

కుభీర్, మే 16: కుభీర్ మండల సర్వసభ్య సమావేశం గురువారం జరగాల్సి ఉండగా నిర్ణయించిన సమయం దాటిపోయినప్పటికి ముగ్గురు ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, ఎంపీడీవో శ్రీనివాస్ ప్రకటించారు. సమావేశం తదుపరి ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని వారు తెలిపారు. .

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎదులాపురం, మే 16 : ఆదిలాబాద్ మండలంలో 11కేవీ శాంతినగర్ ఫీడర్‌లో మరమ్మతుల కోసం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శాంతినగర్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే లాండసాంగ్వీ ఫీడర్ మరమ్మతుల కారణంగా మండలంలోని లాండసాంగ్వీ, అర్లి(టీ), నిషాన్‌ఘట్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం12 వరుకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజినీర్ తిరుపతి రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ మండలం భూక్తపూర్ సబ్‌స్టేషన్‌లో టౌన్-3 ఫీడర్ మరమ్మతులు కొరకు భూక్తాపూర్, భాగ్యనగర్, వడ్డెరకాలనీ, క్రాంతినగర్, హమాలీవాడ, తాడిగూడ, మహాలక్ష్మీవాడు, చిల్కురి లక్ష్మీనగర్, జైజవాన్‌నగర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలి
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

నిర్మల్ అర్బన్: మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము

నిర్మల్ అర్బన్, మే 16 : రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీని వెంటనే గద్దెదించాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై రైతులు, నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాదాపు అరగంట పాటు రైతుల పక్షాన ఆందోళన చేయడంతో రోడ్డుపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు అక్కడికి చేరుకొని నాయకుల ధర్నాను విరమింపజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము మాట్లాడుతూ, రైతులు పండించిన దొడ్డు రకం ధాన్యానికి రూ.500 బోనస్ వెంటనే అమలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పిచడం లేదని గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రైతుల సమస్యలు పరిష్కరించే వరకు వారికి అండగా నిలిచి ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యుడు నజీర్, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, చిన్నా రెడ్డి, సుదర్శన్, నయాం, అక్రం, రిజ్వాన్, మహబూబ్, అనిల్, మహేందర్, శివాజీ, ఆకాశ్, విశాల్, సందీప్, దేవేందర్, అశోక్, శ్రీనివాస్, సుశీల్, మసూద్ అలీ, సాదిక్ పాల్గొన్నారు.

రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసగిస్తుంది

భైంసా, మే 16: ఎన్నికల హామీలు అమలు చేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసగిస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు విలాస్ గాదేవార్ అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం భైంసాలో ఆర్డీవో కోమల్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముగిసిన వెంటనే ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు సన్నరకం ధాన్యానికి ఇస్తామనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతుబంధు, రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేస్తున్నదన్నారు. వినతి పత్రం అందించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పోశెట్టి, వాసే, తదితరులు ఉన్నారు.

ఖానాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుల ఆందోళన

ఖానాపూర్ టౌన్, మే 16: రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజగంగన్న అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ ఆదేశాలతో ఖానాపూర్‌లోని తెలంగాణ చౌక్ వద్ద రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాజగంగన్న మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని, తడిసిన ధాన్యాన్ని గోదాములకు తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గొరికర్ రాజు, కల్వకుంట్ల నారాయణ, సక్కారం శ్రీనివాస్, అబ్దుల్ ఖలీల్, కారింగుల సుమన్, పుప్పాల గజేందర్, శనిగారపు శ్రావణ్, కొక్కుల ప్రదీప్, నాగేందర్, గాండ్ల శంకర్, పెద్ది మల్లేశ్, గాజుల అజయ్, బలగం రమేశ్, రైతులు పాల్గొన్నారు.

వరి పంటకు బోనస్ చెల్లించాలి

బోథ్, మే 16: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వరి పంటకు రూ. 500 బోనస్ చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పార్టీ పిలుపు మేరకు తహసీల్దార్ సుభాష్‌చందర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటకు గిట్టుబాటు ధరలతో పాటు బోనస్ చెల్లించాలన్నారు. వానకాలం పంట సీజన్ మొదలవుతున్నందున రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ డీ నారాయణరెడ్డి, రైతు సంఘం మండల శాఖ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌యాదవ్, ఎలుక రాజు, అల్లకొండ ప్రశాంత్, సత్యనారాయణ, సుభాష్, డాక్టర్ స్వామి, సురేశ్, రమేశ్, బీ లింగారెడ్డి, వెంకటరమణ, ఇఫ్తేకర్ పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొండి

నిర్మల్ టౌన్, మే 16 : బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజేశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్య సంవత్సరానికి గాను ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఎస్సీ కేటగిరిలో ఈ నెల 18 నుంచి వచ్చేనెల 7వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణంలో రూ.2 లక్షలు,గ్రామీణంలో 1.50 లక్షల ఆదాయం ఉన్న వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ 11వ తేదీన లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. మొత్తం 52 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

నిర్మల్ చైన్‌గేట్, మే 16 : అంగన్‌వాడీ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని ఇన్‌చార్జి జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి నాగమణి అన్నారు. గురువారం నిర్మల్‌లోని టీఎన్‌జీవోస్ భవనంలో నిర్మల్ సెక్టార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల బరువు, ఎత్తును ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ గౌరి, రజని, దేవి, భాగ్యవతి, మంగళప్రసన్న, సావిత్రి, జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితాలు

భైంసా, మే 16: విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌కు చెందిన విద్యార్థులు 10/10 జీపీఏ సాధించినందుకు సన్మానించారు. కార్యక్రమంలో విభాగ్ సహాయ కార్యదర్శి సరికొండ దామోదర్, సభ్యులు గోపాల్, కిషన్, అల్లకొండ రాజేశ్వర్, ఆకుల గోపాల్‌దాస్, కాండ్లి సాయినాథ్, ఉప్పు భోజన్న, శ్రీరాముల గంగాధర్, రవి పాల్గొన్నారు.

సీఎంఆర్ పూర్తి చేయని వారిపై చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, మే 16 : సకాలంలో కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) సరఫరా పూర్తి చేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మిల్లర్లను హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లు, సీఎంఆర్ సరఫరాపై అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మిల్లరు నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ పూర్తి చేయాలని ఆదేశించారు. నిబంధనలపై నిర్లక్ష్యం వహిస్తే మిలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లుల వారీగా లక్ష్యం, పూర్తి చేసిన సరఫరా, నిల్వ ఉన్న ధాన్యం వివరాలను సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించాలని అన్నారు. వారం రోజులుగా సీఎంఆర్ సరఫరా చేయని మిల్లర్లకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, డీఆర్‌వో భుజంగ్‌రావు, ఆర్డీవోలు రత్నకల్యాణి, కోమల్‌రెడ్డి, డీఎస్‌వో నందిత, డీఎం సివిల్ సప్లయ్ అధికారిణి శ్రీకళ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అభినందించిన టీఎన్జీవోస్ నాయకులు

నిర్మల్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసినందుకు టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులు, ప్రజలకు ఎక్కడ కూడా ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడం ఎంతో గొప్ప విషయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీనివాస్ జయం, సెక్రటరీ ఎస్ మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాములు, నిర్మల్ టౌన్ కార్యదర్శి శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణ్, సుధాకర్ పాల్గొన్నారు.

ఐచర్ వాహనాలు ఢీ : పలువురికి గాయాలు

భైంసాటౌన్, మే 16 : తిమ్మాపూర్ వద్ద గురువారం తెల్లవారుజామున రెండు ఐచర్ వాహనాలు ఎదురెదురుగా ఢీ కొట్టుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ వివరాల ప్రకారం.. భైంసా నుంచి మద్యం లోడుతో నిర్మల్ వైపు వెళ్తున్న ఐచర్ వాహనం, అదే సమయంలో నిర్మల్ వైపు నుంచి మామిడికాయల లోడుతో భైంసా వైపునకు వస్తున్న ఐచర్ వాహనం తిమ్మాపూర్ వద్ద ఎదురెదురుగా ఢీ కొన్నాయి. మామిడికాయల లోడుతో వస్తున్న వాహనం రోడ్డుపై బోల్తా పడింది. డ్రైవర్ అమ్జద్‌ఖాన్, మద్యం లోడుతో వెళ్తున్న డ్రైవర్ శంకర్, అందులో ఉన్న దిక్షిత్, సందీప్, వంశీలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. డ్రైవర్ శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దోస్త్ సహాయం కేంద్రం ప్రారంభం

నిర్మల్ అర్బన్, మే 16 : నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం దోస్త్ సహాయ కేంద్రాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ భీమారావు ప్రారంభించారు. దోస్త్ ప్రక్రియ ద్వారా విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందవచ్చని అన్నారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే సహాయ కేంద్రంలో పరిష్కారం పొందవచ్చన్నారు. ఇంటర్ పాసైన జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీ కోసం మే 6వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని, మూడు విడతల్లో అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుందని మొదటి విడుత ఈ నెల 6 నుంచి 29వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో దోస్త్ కన్వీనర్ రవి కుమార్, అధ్యాపకులు దిలీప్ కుమార్, పీజీ రెడ్డి, అజయ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల మంజూరుపై హర్షం

కుంటాల, మే 16: గత కొన్నేళ్లుగా కుంటాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థాపించాలని గ్రామస్తులు చేసిన కృషి ఫలితంగా కేసీఆర్ ప్రభుత్వం కళాశాల మంజూరు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కళాశాలకు తాత్కాలికంగా జడ్పీ హైస్కూల్‌లో కొన్ని గదులు కేటాయించగా నిర్వహణ, కనీస వసతులు విషయమై గురువారం గ్రామస్తులు సమావేశమయ్యారు. విరాళాలు సేకరించి కళాశాలకు తోడ్పాటు నివ్వాలని నిర్ణయించారు. కళాశాల విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం కేటాయించిన కళాశాలను కాపాడుకోవాలని అన్నారు. గురువారం నుంచి పరిసర ప్రాంత గ్రామాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం ప్రచారం చేయాలని నిర్ణయించారు. సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షుడు జుట్టు గజేందర్, మాజీ సొసైటీ చైర్మన్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సమతా వెంకటేశ్, జుట్టు సుధాకర్, యువకులు పాల్గొన్నారు.

పెంబిలో ఉపాధి హమీ ప్రజా వేదిక

ప్రజా వేదికలో మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

పెంబి, మే 16: 2023-24 సంవత్సంలో ఉపాధి హమీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారులు ప్రతి గ్రామంలో సోషల్ ఆడిట్ నిర్వహించి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్డీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు, అవకతవకలను సోషల్ ఆడిట్ సిబ్బంది అధికారుల ముందు వివరించారు. 2023-24 సంవత్సరానికి గాను మండలంలో రూ.4,48,87,220 కూలీలకు చెల్లించగా రూ. 66,35,846 మెటీరియల్ కోసం ఖర్చు చేసిట్లు తెలిపారు. మొత్తం మండలంలో రూ.5,15,23,066 ఉపాధి పనులు చేపట్టామన్నారు. టీఏలపై రూ.1,52,614, ఆపరేటర్‌పై రూ.20,700, ఫీల్డ్ అసిస్టెంట్లపై రూ.15,604 ఎఫ్ఎస్‌వో శ్రీలత, కీర్తిరెడ్డిపై రూ. 9972, ఆయా పంచాయతీ కార్యదర్శులపై రూ.16570 రికవరీ రాసినట్లు తెలిపారు. రికవరీ రాసిన ప్రతి ఒక్కరూ తప్పకుండా చెల్లించాలని డీఆర్డీవో అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు రమాకాంత్, సుధాకర్ రెడ్డి, టీఏ శేఖర్ పాల్గొన్నారు.

నివాసాల్లో ఆగిన వర్షపు నీరు తొలగింపు

నర్సాపూర్(జీ), మే 16: బామ్ని గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి జనావాసాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురయ్యారు. గురువారం తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్ గ్రామాన్ని సందర్శించారు. నీటి నిల్వకు కారణమైన కాలువలోని మట్టిని జేసీబీ ద్వారా తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా కాలువలను పూడ్చి వేసినచో చట్టపరంగా అపరాధ రుసుము విధిస్తామని, మురుగు కాలువల్లో చెత్తను వేయకూడదని అధికారులు పేర్కొన్నారు. ఇందులో ఆర్ఐ వేణుగోపాల్ ఉన్నారు.

శంకర్‌ను సన్మానించిన వైద్యులు

సన్మానిస్తున్న వైద్యులు అనిల్

భైంసా, మే 16 : పట్టణంలోని కృష్ణ నర్సింగ్‌హోంలో పని చేస్తున్న శంకర్‌కు జేడీఆర్ మెమోరియల్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపీ అసిస్టెంట్‌గా పని చేస్తూ మంచి విధులు నిర్వర్తించినందుకు సేవారత్న పురస్కారంతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు దామోదర్ రెడ్డి, ప్రీతమ్, సూర్యకాంత్ రెడ్డి, పవన్, సుమలత, దీప జాదవ్, పుండలిక్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

తగ్గుతున్న డెంగీ కేసులు

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా
- పలు చోట్ల వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీలు

ఎదులాపురం : కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజర్షి షా, అధికారులు

ఎదులాపురం, మే 16 : ఆదిలాబాద్ జిల్లాలో మూడేండ్లుగా డెంగీ కేసులు తగ్గుతున్నాయని, అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ 2022 నుంచి ఇప్పటి వరకు నమోదైన కేసు వివరాలను తెలియజేశారు. పవర్ పాయింట్ ద్వారా డెంగీ ప్రబలే తీరు, నివారణ చర్యల గురించి వివరించారు. అనంతరం కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. జిల్లాలో డెంగీ నివారణకు క్షేత్రస్థాయిలో పూర్తి చర్యలు తీసుకోవడంతోనే కేసులు తగ్గుతున్నాయని తెలిపారు. డెంగీ నివారణకు ప్రతి పీహెచ్‌సీ, సబ్ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వారంలో రెండు రోజులు డ్రైడేను నిర్వహించాలన్నారు. గ్రామాల్లో వైద్య, విద్య, పంచాయతీ, మున్సిపల్, సెర్ప్, మెప్మా, ఆర్ అండ్‌బీ అధికారులు సమన్వయంతో కలిసి డెంగీ నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా హైరిస్క్ ఏరియాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలన్నారు.మున్సిపాలిటీలోని వార్డుల్లో ఫాగింగ్ మిషన్ తిరగాలని, పరిశుభ్రత పాటించేలా మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్, వైద్య, విద్య, తదితర శాఖ సిబ్బంది, అధికారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ అభిజ్ఞన్, జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ ఖామర్ హైమద్, డీఆర్‌డీఏ సాయన్న, కుష్టు నివారణ అధికారి గజానన్ పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, మే 16: ముందస్తు జాగ్రత్తలతో డెంగీ వ్యాధిని నివారించవచ్చని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయ్ కుమార్ అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం శ్యాంపూర్ పీహెచ్‌సీ పరిధిలోని సాలేవాడ(బీ) గ్రామ పంచాయతీలోని తాండ్రలో పంచాయతీ, వైద్య సిబ్బంది నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ డెంగీ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రాథోడ్ సందీప్, వైద్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నార్నూర్,మే16 : నార్నూర్, గాదిగూడ, ఝరి ప్రాథమిక ఆరోగ